క్లుప్తంగా

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



దుందిరాలపాడు/ఊటుకూరు(గంపలగూడెం): రిపబ్లిక్ డే సందర్భంగా దుందిరాలపాడు పంచాయతీ పరిధిలోని మూడు ప్రభుత్వ పాఠశాలల్లో 150 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్‌ను మిట్టగూడెంకు చెందిన కాపా సుధాకర్ శుక్రవారం పంపిణీ చేశారు. సర్పంచ్ బంకా బాబురావు, ఎంపీటీసీ టి. వెంకట్రావమ్మ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కుంభగిరి రాంబాబు, నేరెళ్ల రంగనాథ్, చెరుకూరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హైస్కూల్‌కు ప్రింటర్ వితరణ..

ఊటుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు ఆలపాటి ఉమామహేశ్వరరావు రూ. 20 వేల విలువ చేసే ప్రింటర్‌ను గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందజేశారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



విస్సన్నపేట: ఆర్య వైశ్య సంఘం మండల, పట్టణ నూతన కార్యవర్గాల ఎన్నిక స్థానిక ఆర్య వైశ్య కల్యాణ మండపం వద్ద శుక్రవారం జరిగింది. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా కంభంపాటి బద్రీనాథ్, కార్యదర్శిగా కుక్కడపు రాము, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా అనుమోలు శివబాజీ, కార్యదర్శిగా కోరుకొండ చంటి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు గోళ్ల గుర్నాథరావు, కుక్కడపు నాగేశ్వరరావు, కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉద్యోగులకు సన్మానం



గంపలగూడెం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గంపలగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఈఓ జి. శ్రీనివాసరెడ్డి, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ జి. సౌజన్య, వెల్ఫేర్ అసిస్టెంట్ కె. నాగేశ్వరరావులకు సర్పంచ్ కోట పుల్లమ్మ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వార్డు సభ్యు లు, సచివాలయ, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కూనపరాజుపర్వ - మాధవరం రోడ్డు పనులు ప్రారంభం



రెడ్డిగూడెం: కూనపరాజుపర్వ- మాధవరం రోడ్డు పునర్నిర్మాణ పనులను శుక్రవారం జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కృషితో ఆర్అండ్‌బీ డిపార్టుమెంట్ నుంచి మంజూరైన రూ. 66 లక్షల నిధులతో 4 కిలోమీటర్లు పాడైపోయిన పంచాయతీ రాజ్ రోడ్డు పునర్నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. వీవీ రోడ్డులో గణపవరం అడ్డరోడ్డు నుంచి మద్దులపర్వ వరకు ఆర్అండ్‌బీ రోడ్డు మరమ్మతులు చేపట్టే నిమిత్తం రూ. 50లక్షల నిధులతో టెండర్లు పిలుస్తామని చెప్పారు. సర్పంచ్ మాతంగి వెంకటేశ్వరరావు, తోటకూర రవిబాబు, మండల సచివాలయల కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, రెడ్డిగూడెం సొసైటీ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొనకాల తులసీరావు, గుత్తి పుల్లయ్య, దాకారపు సుబ్బారావు, వీర్ల శ్రీను, చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

29న మండల పరిషత్ సమావేశం

ముసునూరు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 29న జరుగుతుందని ఎంపీడీఓ జి.రాణి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈ నెల 30న నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశాన్ని అనివార్య కారణాల వల్ల 29వ తేదీకి మార్పు చేశామని చెప్పారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కొండా దుర్గాభవాని అధ్యక్షతన సోమవారం ఉదయం 10 గంటలకు సమావేశం జరుగుతుందని, సభ్యులు, ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

త్రివర్ణ పతాక రెపరెపలు

- వాడవాడలా ఘనంగా గణతంత్ర వేడుకలు
- జాతీయ పతాకాల ఆవిష్కరణ

మైలవరం: గణతంత్ర దినోత్సవాన్ని మైలవరం, తిరువూరు, నూజివీడు నియోజకవర్గాల్లో శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, వైఎస్సార్ సీపీ కార్యాలయాలు, ప్రధాన సెంటర్లు, విద్యాసంస్థల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వక్తలు వివరించారు. జాతీయ నాయకుల త్యాగాలను కొనియాడారు. వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పేర్కొన్నారు. మైలవరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం, మూడు బొమ్మల సెంటర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జడ్జి ఎం. శైలజ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశ ప్రజలు స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు, విధులు తెలుసుకుని చట్టాలకు లోబడి నడుచుకోవాలన్నారు. న్యాయవాదులు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణి స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ రామారావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం. శ్రీనివాస్, ఎస్ఎస్‌కే హైస్కూల్‌లో డైరెక్టర్ జి. మోహనరావు, గౌతమ్ హైస్కూల్‌లో డైరెక్టర్ జి. సురేష్, లీలావతి స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు ఉడతా లక్ష్మీనారాయణ, గ్రంథాలయంలో కోయ సుధ, చంద్రాలలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జె. గంగాధరరావు, మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు నిర్వహించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



తిరువూరు కోర్టులో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న జడ్జి మోతీలాల్ నాయక్



తిరువూరు ఆర్డీఓ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో వేడుకలు



గంపలగూడెం పోలీస్‌స్టేషన్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎస్ఐ పి. రాంబాబు, సిబ్బంది, విద్యార్థులు



గంపలగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద వేడుకలు

● గంపలగూడెం: గంపలగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద సీనియర్ అసిస్టెంట్ సవిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కోట శామ్యూల్, పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పి . రాంబాబు, తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల సర్వేయర్ సాంబశివరావు, ఎంఆర్సీలో ఎంఈఓ పీవీడీఎల్ నరసింహారావు, పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి శృతి, పంచాయతీ కార్యాలయం వద్ద ఈఓ శ్రీనివాసరెడ్డి, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షుడు వి. రామకృష్ణ, కేజీబీవీలో ప్రత్యేక అధికారి వెంకటలక్ష్మి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

● తిరువూరు: ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మేజిస్ట్రేట్ మోతీలాల్ నాయక్, రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ మాధవి, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ బాలకృష్ణ, మండల పరిషత్‌లో ఎంపీడీఓ నాగేశ్వరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, గ్రంథాలయంలో లైబ్రేరియన్ పద్మావతి, పశు వైద్యశాలలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ అభిలాష్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

● జి.కొండూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో ఎంపీపీ పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● చాట్రాయి: దేశ సమగ్రత, సమైక్యతల కోసం యువత ముందుండాలని ఏపీ కో-ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం పోతనపల్లి, బూరుగుగూడెం, చాట్రాయి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఎంపీపీ లంకా నిర్మల, ఎంపీడీఓ దుర్గాప్రసాద్, ఎంఈఓ బ్రహ్మచారి పాల్గొన్నారు. తహసీల్దార్ వై. రంగారావు, ఎస్ఐ స్వామి, పోలవరంలో సర్పంచ్ సత్తెనపల్లి లక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు చెలికాని బాబ్జీ, చనుబండలో మోరంపూడి నాగేశ్వరరావు, నరసింహారావుపాలెంలో వైస్ ఎంపీపీ పుచ్చకాయల సుబ్బారెడ్డి తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

● విస్సన్నపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఎస్. వెంకటరమణ, తహసీల్దార్ కార్యాలయంలో డీటీ మోతీయా, సచివాలయం వద్ద ఈఓ మురళి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ ఎస్. నాగమల్లేశ్వరి, ఉప సర్పంచ్ ఎం. సత్యనారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

● అంబేడ్కర్ విగ్రహంవద్ద దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బస్టాండ్ సెంటర్‌లో గాంధీ బొమ్మ వద్ద గణతంత్ర వేడుకలు జరిగాయి.

● రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో, రెడ్డిగూడెం సొసైటీ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ రామినేని దేవీ ప్రవణ్య, వైస్ ఎంపీపీ-1 చాట్ల రాబర్టు, మండల సచివాలయ కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ మల్లాది రాణి, సొసైటీ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ కుప్పిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కట్టా దేవదానం తదితరులు పాల్గొన్నారు.

● ఆగిరిపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోళ్ల అనూష జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, ఎంపీడీఓ శంకరరావు, గోళ్ల ఇస్సాకు పాల్గొన్నారు. తహసీల్దార్ ఉదయ్ భాస్కర్, ఎస్ఐ చంటిబాబు జాతీయ జెండాను తమ కార్యాలయాల్లో ఆవిష్కరించారు. ఎంవీఎస్, వైవీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ యోహాను జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆగిరిపల్లి వేద పాఠశాలలో పాఠశాల కార్యదర్శి సూరి శర్మ, ఆగిరిపల్లి, ఈదర, అడవినెక్కలం, సురవరం జెడ్పీ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



కొండపల్లిలో జాతీయ నాయకుల చిత్రపటాల వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న కమిషనర్, కౌన్సిలర్లు

● ముసునూరు: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జి.రాణి, ఈఓపీఆర్డీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ దాసరి సుధ, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ నాగఫణిభూషణరావు, హైస్కూల్లో హెచ్ఎం సునీల, వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ బీవీ సుబ్బారావు, పీహెచ్‌సీల వద్ద వైద్యాధికారులు షకీనా ఇవాంజిలిన్, కరీముల్లా, వ్యవసాయ శాఖ ఏఓ మధుమోహన్ ఆధ్వర్యంలో సొసైటీలు, రైతు భరోసా కేంద్రాల వద్ద ఆయా అధ్యక్షులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వలసపల్లి వ్యవసాయ సొసైటీ వద్ద నీటి సంఘం అధ్యక్షుడు గుళ్లపూడి రాముడు ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షుడు డి.సుబ్రహ్మణ్యం, సర్పంచ్ దామోదర్, ఎంపీటీసీ సత్యవాణీమూర్తి పతాకావిష్కరణ చేశారు.

● కొర్లగుంట, ముసునూరు, రమణక్కపేట, గోగులంపాడు, గోపవరం, వలసపల్లి, కాట్రేనిపాడు, వ్యవసాయ సొసైటీల వద్ద అధ్యక్షుడు కాటేపల్లి లింగారావు, నామముల లక్ష్మయ్య, నాగళ్ళ వెంకటేశ్వరరావు, కోటగిరి గోపాలకృష్ణ, యనమదల రాజా వరప్రసాద్ పతాకాలను ఆవిష్కరించారు. గ్రామ సచివాలయాల వద్ద సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్ల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

● ఇబ్రహీంపట్నం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం, వార్డు సచివాలయాల్లో పీఏసీఎస్ చైర్మన్ మునగాల శివారెడ్డి, సచివాలయాల కో-ఆర్డినేటర్ లంకే అంకమోహనరావు, వార్డు కౌన్సిలర్ నల్లమోతు లక్ష్మీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గుంటుపల్లిలో ఎంపీపీ పాలడుగు జోత్స్న, సర్పంచి భుక్యా కవిత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉప సర్పంచి మేరి, పంచాయతీ కార్యదర్శి మునేశ్వరరావు, పాలడుగు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. నిమ్రా కళాశాలలో అకడమిక్ డైరెక్టర్ తమ్మినేని నారాయణమూర్తి, శ్యామ్‌ప్రసాద్ జెండా ఎగురవేశారు. గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్‌రావు స్థానికులతో కలిసి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. కొండపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గుంజా శ్రీనివాస్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించి త్రివర్ణపతాకం ఆవిష్కరించారు. కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

● ఎ.కొండూరు: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రవికాంత్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అంకరాజు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి స్వాతి, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కేజీబీవీ పాఠశాలలో, కంభంపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నాయకులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ భూక్య గనియా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు నరెడ్ల వీరారెడ్డి, ఎంపీపీ కలసాని నాగలక్ష్మి, వైస్ ఎంపీపీలు గుంటక శివారెడ్డి, సిద్దం పద్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



మైలవరం వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు



వైఎస్సార్ సీపీ ఇబ్రహీంపట్నం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన నాయకులు



జి.కొండూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వేడుకలు



గుంటుపల్లి సచివాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిన ఎంపీపీ పాలడుగు జోత్స్న తదితరులు



మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల విన్యాసం



విస్సన్నపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలు



రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద వేడుకలు



ఆగిరిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో వేడుకలు



ముసునూరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలు



ఎ.కొండూరు ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ నాగలక్ష్మి

పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం రాజ్యాంగం లక్ష్యం



సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తోన్న సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

నూజివీడు: భారత రాజ్యాంగం దృష్టిలో ప్రతి ఒక్కరూ సమానమేనని, ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం కల్పించడమే రాజ్యాంగ లక్ష్యమని సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం సబ్ కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు నుంచే మనదేశం సర్వసత్తాక ప్రజాస్వామ్య దేశంగా మారిందన్నారు. స్వాతంత్య్ర పోరాటంలో అసువులు బాసిన మహనీయుల త్యాగాలు భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక కోర్టు భవనాల ఆవరణలో అదనపు జిల్లా జడ్జి ఎ. నాగశైలజ, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నూజివీడు ట్రిపుల్ ఐటీలో డైరెక్టర్ ఆచార్య ఎం. చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డీఎస్పీ ఈ. అశోక్‌కుమార్ గౌడ్, సీఐలు బాల సురేష్, ఎంవీవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఐ తలారి రామకృష్ణ, ఎంపీడీఓ వీఏ విజయ్‌కుమార్, తహసీల్దార్ డీవీఎస్ యల్లారావు తమతమ కార్యాయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పీజీ కేంద్రంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎంవీ బసవేశ్వరరావు, హార్టీకల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రత్తిపాటి విజయలక్ష్మి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు, గ్రంథాలయాలు, వసతి గృహాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



ట్రిపుల్ ఐటీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న డైరెక్టర్ ఆచార్య చంద్రశేఖర్



నూజివీడు మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్ అబ్దుల్ రషీద్

మాదిగలు ఐక్యంగా జీవించాలి



ముసునూరు: మాదిగ జాతి ప్రజలంతా ఐక్యంగా జీవిస్తూ హక్కులు సాధించుకోవాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు గురిందపల్లి చిట్టిబాబు అన్నారు. కాట్రేనిపాడు-చిల్లబోయినపల్లి సరిహద్దులోని మాదిగ కొండ ప్రాంగణంలో మండల నేతలు కంబాల రాంబాబు, గద్దల మోహనరావు ఆధ్వర్యంలో మాదిగ ఉత్సవ్-2024 కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాదిగల ఆచార, సంస్కృతి, సంప్రదాయాలను శాశ్వతంగా నిలబెడుతూ, భవిష్యత్ తరాలకు చాటి చెప్పే విధంగా మాదిగ కొండ వద్ద ఏటా మాదిగ ఉత్సవ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మాదిగ ప్రముఖులు, ఉద్యోగులు, రాజకీయ నేతలు, పాస్టర్లను శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఐదు వేల మందితో ప్రేమ విందు జరిగింది. నూజివీడు, ఏలూరు, విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాల ప్రముఖులు, పాస్టర్లు, మండలంలోని పలు గ్రామాల మాదిగలు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

ఇబ్రహీంపట్నం: భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ పి.నవీన్‌గౌతమ్ రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించి జెండా వందనం చేశారు. మూలపాడు జెడ్పీ పాఠశాలలో జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కాచవరం ఎంపీపీ పాఠశాలలో సర్పంచి డి.రాజేంద్రప్రసాద్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంపీటీసీ ఎం.రంగస్వామి, హెచ్ఎం అమర్‌నాయక్ పాల్గొన్నారు.

అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు

జగ్గయ్యపేట అర్బన్ : స్థానిక నకాశిబజారులోని కనకదుర్గ అమ్మవారి ఆలయ 33వ వార్షికోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు రామప్పపంతులు ఆధ్వర్యంలో అభిషేకాలు, లక్ష నామాలతో కుంకుమార్చన, సామూహిక కుంకుమ పూజలు చేశారు.

తిరువూరు నగర పంచాయతీ కమిషనర్‌గా లోవరాజు

తిరువూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తిరువూరు నగర పంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్ బాలకృష్ణను నెల్లూరు మున్సిపాలిటీకి బదిలీ చేస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. తిరువూరు నగర పంచాయతీ కమిషనర్‌గా తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు నియమితులయ్యారు.